"రేపొకసారి మా ఇంటికేసిరా!" అంది లీలావతి.

"అల్లాగే" అన్నాడు నటేశన్.

"మర్చిపోక తప్పకుండా రా!" మళ్ళీ అంది లీలావతి.

"నువ్వు పిలుస్తే మరుపా? ఎంతమాట. నిన్ను మర్చిపోతే నన్ను నేనే మర్చిపోయినట్లు!" అన్నాడు.

"ఆమాటలు పోనిచ్చుకున్నావుకాదు" అంది లీలావతి.

"ఏ మాటా పోనిచ్చుకునే వుద్దేశ్యం నాకెప్పుడూలేదు. మరి వస్తా! వస్తా అల్లూభైయ్యా!"

వెళ్ళిపోయాడు నటేశన్. రాత్రి పదిన్నర అయిపోతోంది. సగం బజారంతా ఖాళీ అయిపోతోంది. సేల్సుమెన్ వూరికే విసుక్కుంటున్నారు. రోడ్డుమీద అప్పుడో కారూ-ఇప్పుడో కారూ పోతున్నాయి.

ఫిరోజ్ 'ఇవిగోనండి. టెరిలీన్ చీరలు" అన్నాడు. లీలావతినెమ్మదిగా ఒక్కొక్కటీ విప్పి చూస్తోంది. పమిటిచెంగుకు గజంపైర జరీ అంచు, చుట్టూ దోసెడు వెడల్పు జరీ అంచు వున్నయ్ ఆ చీరలకి. ముదురు ఎరుపు, లేక నీలం, పసుపు, లేత ఆకుపచ్చ మొదలైన రంగుల్లో వున్నాయి ఆ చీరలు. ఫిరోజ్‌కి, ఆమె లేత పసుపు చీరకట్టుకుంటే చూడాలనిపించింది. ఆమె వేసుకున్న జాకెట్ ఆమెవంటి రంగులో కలిసిపోయి, ఆమె జాకెట్ వేసుకోలేదేమో అనే భ్రమ కలిగిస్తోంది ఫిరోజ్‌కి. చీరకూడా అల్లాంటిదే కట్టుకుంటే!!

లీలావతి తెల్లని చీరలు రెండూ, లేత గులాబి చీరలు రెండూ, లేత నీలంచీరలు రెండూ తీసింది.

"ఇంక ఇవి చాల్ను! డెకరాన్ శారీస్ చూపెట్టు!" అంది లీలావతి. పసుపురంగు చీరలు తీయకపోవటంతో హతాశుడైనాడు ఫిరోజ్.

"పసుపురంగు తీయలేదు మీరు! అది ఎంతో బాగా వుంటుంది మీకు: ఆ పచ్చని చీరతో ఇప్పుడు మీరువేసుకున్న జాకెట్ వేసుకుంటే దేవతాస్త్రీలా వుంటారు" వినయంగా భక్తిగా అన్నాడు ఫిరోజ్.

లీలావతి గర్వంగా నవ్వింది. ఆమె చెంపలు గులాబీరంగుతో సొట్టలుపడ్డాయ్. నల్లని చారెడేసి కళ్ళు నక్షత్రాలల్లె మెరిశాయ్.

"ఈ చీరలు నాకుకాదులే! మా అమ్మాయికి! మా అమ్మాయి నల్లగా వుంటుంది. తండ్రి పోలిక వచ్చింది. దానికి రేపు పుట్టిన రోజు, అంచేత పార్టీకి వుంటాయి అని కొంటున్నాను. మళ్ళీ కాలేజీకి పోయేరోజులొచ్చాయిగా! అందుకని ఏకంగా కొంటున్నాను." అంది లీలావతి.

"రేపు మీ అమ్మాయి పుట్టినరోజా!" అన్నాడు అల్లూరాం.

"అవునోయి. కార్డు యింట్లో మర్చిపోయాను. రేపు మీస్టాఫ్ అంతటినీ తీసుకు పార్టీకిరా!" అంది.

"చదువుకుంటూందా?"

అన్నాడు అల్లూరాం.

"ఆఁ నాగపూర్‌లో యం. ఎ. చదువుతోంది!" అంది లీలావతి.

నీరసంగా డెకరాన్ చీరలున్న బీరువావేపు కదిలాడు ఫిరోజ్!

లీలావతి వాళ్ళ అమ్మాయి మంచితనాన్ని గురించీ, వాళ్ళ నాన్నకి (అంటే తన భర్తకి) తనమీదవుండే అపార ప్రేమను గురించీ మాట్లాడుతోంది. అల్లూరాం వింటున్నాడు.

□□□



# హలో! హలోహలో!



# అప్పలరాజూ అప్పులురాజూ

చాలాకాలం తర్వాత ఆగొంతు వినిపించింది. చటుక్కున వెనుతిరిగి చూశాను.

రపీమని అంతవరకు విచ్చివున్నగొడుగు మూతపడిపోయింది. ఆ గొడుగు చాటునించి ముఖం కనిపించింది. అప్పలరాజు!

అప్రయత్నంగా నా పెదవులమీద చిరునవ్వు మొలకెత్తింది. "ఏమిటోయ్ మా ఇంటివైపు రావడం మానేశావ్?" అన్నాను అనాలోచితంగానే.

"మీ ఇల్లు చాలా దూరమైపోయిందోయ్!" చూస్తూండగానే అప్పలరాజు ముఖంలో విచార జీమూతాలు అలముకున్నాయి.

"అంటే, నువ్వు వేరేఇంటికి మారావా?"

"ఛా - ఛా .... నేను ఆ ఇల్లు మార్చడమే! ఈ జన్మలో మళ్ళీ అలాంటి ఇంటావిడ-సారీ-ఇల్లుగలావిడ దొరకొద్దూ?"

"మరి మా ఇల్లు నీకు ఎలా దూరమైంది?"

"మీ వీధి ఇప్పుడు వన్ వే ట్రాఫిక్ అయిందిగా?"

"ఐతే ఏం—మార్కెట్ వీధివైపు నించి రావొచ్చుగా?"

"అక్కడే వచ్చిందయ్యా చిక్కు."

"అదేమిటీ?"

"అవైపు వీధి మొగదలలో ఒక పత్రిక అమ్మే కొట్టును పోయిన సంక్రాంతినాడు ఎవరో తెరిచారుగా?"

జి. వి. జి.

"అవునూ - జైహింద్ న్యూస్ పేపర్ మార్ట్."

"ఆ కొట్టువాళ్ళదగ్గర ఆ సంక్రాంతినాడే ఐదు రూపాయిలకు ఏ వేవో సంక్రాంతి సంచికలు అప్పుగా పుచ్చుకున్నాను...."

"ఓహో - సరేలే ...ఇప్పుడు విషయం అర్థమైంది" అన్నాను నవ్వుతూ.

ఇదీ అప్పలరాజు వరస .... అతను అప్పులు చేయడానికే పుట్టాడు; అతనికి అప్పులుఇవ్వడానికే కొందరు పుట్టారు.

హఠాత్తుగా అప్పలరాజు సీరియస్ గా ముఖంపెట్టి "అది సరే కాని. మన రామారావుగాడు డబ్బంతా ఏం చేస్తున్నాడురా - ఎప్పుడడిగినా, లేదు లేదనే ఏడుస్తూంటాడు?" అన్నాడు.

"ఇంతకీ, నీకు ఎంత డబ్బు బాకీ ఉన్నాడేవిటీ?" అన్నాను ఆశ్చర్యంగానే.

"నాకు బాకీ ఏమిటీ—నేనే వాడి దగ్గర బదులు పుచ్చుకోవాలని చూస్తున్నాను." అంటూ అప్పలరాజు ఠీవిగా షర్ట్ కాలర్ సరి చేసుకొని, "బ్రదర్....చాలా అవసరంగా ఉందోయ్....అర్జంటుగా ఓవంద రూపాయల అరువు ఎక్కడ పుట్టుతుందో చెప్పు" అన్నాడు.

"రక్షించావు....నన్ను అరువు అడుగుతావేమోననుకున్నాను." అంటూ ఆక్కడ్నించి చల్లగా జారుకోబోయాను.

అప్పులు పుట్టించడంలో–అప్పులు తీర్చడంలో కాదు—మా అప్పలరాజు నిష్ణాతుడు. అసలు కొందరికి అప్పులు చేయడానికే ధైర్యం చాలదు. మరికొందరికి అప్పుపుచ్చుకున్న మరుక్షణంనించి దాన్ని ఎలా తీర్చడం అన్న బెంగ ఆవహిస్తుంది. ఐతే, మాఅప్పలరాజు విషయం వేరు....

బాకీమాట ఏమిటని అడిగినప్పుడల్లా డబ్బు లేదని అబద్ధ మాడుతావేవిటయ్యా?" అని కోమలవిలాస్ కాఫీ క్లబ్బు అయ్యరు అడిగితే—

"అందుకే, ఇటుపైన నా చేత అబద్ధ మాడించకండి, స్వామీ!" అని శఫీమవి అనేస్తాడు అప్పలరాజు.

పుట్టనిచోట్లనైతం అప్పు పుట్టించడం ఒక అద్భుతమైన కళ. ఈ నేర్పు అందరికీ సిద్ధించదు. మా అప్పలరాజుకు–వెనుక ఆస్తి ఏమీ లేకపోయినా, ఒకటిమాత్రం ఉంది. అది సమయస్ఫూర్తి. అందులోనే అతనికి ఉంది కీర్తి.

"ఇది బాగా లేదండి. ఊర్నించి వచ్చిన తర్వాత మా బాకీ తీర్చేస్తానని చెప్పారా—లేదా? మళ్ళీ వాయిదాలు వేయడం బావుందా?" అని కిరాణా కొట్టు ఆసామీ అడిగితే—

"నిజమే - బావుండదు. కాని, నేను మా ఊరికి ఇంకా వెళ్ళనేలేదు కదండీ?" అని అట్టే ఆలోచించకుండా సమాధానమివ్వడంలో అప్పలరాజుకు అతనే సాటి.

ఒకసారి ఏదో కంపెనీ బిల్లు కలెక్టరు మా అప్పలరాజు దగ్గరికి రావడమే విసురుగా వచ్చి, "ఏమిటి సార్,...మీకోసం తిరగలేక నా కాళ్ళు పడిపోతున్నాయి. ఇలా ఎన్నిసార్లు సార్? మా మేనేజర్‌కు సంజాయిషీ ఇచ్చుకోలేక చచ్చిపోతున్నా. ఇంతకీ ఒక్క విషయం కుండ బద్దలుకొట్టినట్లు చెప్పేయండి - మీరీ జన్మలో మా బాకీ





తీర్చడం అంటూ ఉందా - లేదా?" అని తీక్షణంగా అడిగాడు.

అందుకు అప్పలరాజు శాంతంగా అంటాడు కదా—"అయ్యా, నీలాంటి కలెక్టర్లకు కాస్త ప్రపంచ జ్ఞాన మనేదిఉండాలి. మీ ఫర్నిచర్ కంపెనీ చాలా చిన్నది; అవునా? ఆ చిన్న కంపెనీలో నీతో సహా నలుగురు బిల్ కలెక్టర్స్ ఉన్నారు; అవునా? అడిగిన తక్షణమే అందరూ బాకీలు చెల్లిచ్చేస్తూంటే మీ నలుగురు కలెక్టర్సుకూ ఏంపనిఉంటుంది? అప్పుడు నీ ఉద్యోగం ఎంతకాలం నిలుస్తుంది?"

దాంతో ఆ బిల్ కలెక్టరు బుర్ర గోక్కుంటూ "అవును, మీరు చెప్పింది నిజమే సార్.... నాకా విషయం తోచిందే కాదు....సరే లెండి-మెల్లగా ఎప్పుడైనావచ్చి కలుసుకుంటా" అంటూ చక్కా వెళ్ళిపోయాడు.

బయటేకాదు; ఉద్యోగం గిరీ చెలాయిస్తూన్న ఆఫీసులో కూడా మా అప్పలరాజు అడ్వాన్స్ పుచ్చుకునేవారిలో చాలా అడ్వాన్స్డుగా ఉంటూంటాడు. ఒకసారి ఆ ఆఫీసు మేనేజరు లెక్కలన్నీ తనిఖీచేస్తూ, మన అప్పలరాజు అకౌంటుచూసి, అతగాడ్ని పిలిపించాడట.

"ఏమండీ అప్పలరాజుగారూ! మీకు తండ్రులు ఎందరు?"

మేనేజర్ ప్రశ్నకు అప్పలరాజు చేతులు నలుపుకుంటూ "అదేమిటి సార్, అలా అడుగుతారు?" అన్నాడు.

"మరి, మీ నాన్నగారికి తద్దినమంటూ ఈ ఒక్క సంవత్సరంలో ఐదుసార్లు అడ్వాన్స్ పుచ్చుకున్నారేమిటండీ?"



బ్రహ్మచారి : తనలో ఎన్ని లోపాలున్నాయో తెలుసుకోడానికి అవకాశాలు లేనివాడు.

---

"అందులో విచిత్రమేముంది సార్? మా నాన్నగారికి తోబుట్టువులు నలుగురు. వాళ్ళందరూకూడా పితృదేవతలయ్యారు. వాళ్ళలో ఎవరికీ పిల్లా పీచులేరు. వాళ్ళు నాకేం ఆస్తి వదలివెళ్ళకపోయినా-వాళ్ళందరికీ నేను తద్దినాలు జరపాల్సిన శ్రాద్ధం మాత్రం నాకు వదలివెళ్ళారు. ఏంచేయను? ప్రతి ఏడూ వాళ్ళ తద్దినాలకే అయిదారుసార్లు అడ్వాన్స్ పుచ్చుకోవాల్సిన కర్మ నాకుపట్టింది" అని నెత్తిబాదుకునేసరికి, అప్పుడా మేనేజర్‌కు అప్పలరాజుపట్ల ఎంతైనా జాలికలిగి ఉండాలి.


చచ్చినవాళ్ళు ఏ స్వర్గాన హాయిగా ఉన్నారో కాని, వాళ్ళ పేర్లు చెప్పి అప్పులు పుచ్చుకుని హాయిగా కాలం గడపడం అప్పలరాజులాంటి వాళ్ళకు మామూలు.

ఒకసారి అప్పలరాజు తన తండ్రి చనిపోయాడని (ఆ మహానుభావుడు మరణించింది పది సంవత్సరాలక్రితం). అంత్యక్రియలకోసం కావాలని ఒక పెద్దమనిషివద్ద యాభైరూపాయలు అప్పు పుచ్చుకున్నాడట. వారం రోజుల్లోగానే తీర్చేస్తానని. అంతే.

ఆరు మాసాలయినా మన అప్పలరాజు ఆ పెద్దమనిషికి తన ముఖంచూపించలేదు. ఒకసారి వాడి గ్రహచారంకొద్దీ ఆ పెద్దమనిషి బజారు వీధిలో దాపరించాడు. ఏం మాట్లాడకుండా ఆయన వచ్చి అప్పలరాజు ఎదుట శివిగా నిలుచున్నాడు. ఒకసారి మీసాలు మెలివేశాడు. ఆయన కళ్ళు చూస్తూండగానే తీక్షణంగా మారాయి. అంతేకాని, ఆ బాకీ సంగతిమాత్రం అడగలేదు.

దాంతో అప్పలరాజు నిజవునా ఎక్కడ కంపించి పోతాడో అనుకున్నా. అయినా, అతగాడికి ఇదొకలెక్కా? అమాంతంగా తల వాల్చేసి, జేబురుమాలతో కళ్ల అద్దుకో సాగాడు. అప్పటికీ ఆ పెద్దమనిషి పెదవి విప్పనేలేదు. కొన్నిక్షణాలాగి, అప్పలరాజు మెల్లగా తలఎత్తి, "మీకు నాముఖం చూపించలేకుండా ఉన్నాను. ఆరుమాసాల్లోనే నా తలమీద మరో పడుగు పడుతుందని కలలోనైనా అనుకోలేదు. వాన రాకడ—ప్రాణ పోకడ తెలియదని ఊరకేఅన్నారా పెద్దలు? నిన్నరాత్రి మాఅమ్మ చనిపోయిందండి (అప్పలరాజును ఈ లోకానికి ప్రసాదించిన పదిరోజులకే ఆ మహాతల్లి కన్నుమూసిందటలెండి) .... అసలు మానాన్న పోవడంతోనే ఆమెకు రోగం తిరగబెట్టింది. మందులకు ఇల్లంతా గుల్లచేసి ఉన్నదంతా ఊడ్చి పెట్టేశాను. ఇప్పుడామె అంత్యక్రియలకు...."అంటూ ఆ తర్వాత మాట్లాడలేక బలంగా ఒక్క నిశ్వాసం వదిలాడు.

పాపం, చూస్తూండగానే ఆ పెద్దమనిషి ముఖంలో రంగులు మారాయి. మనిషి






అమాంతంగా చప్పబడిపోయి. పక్క జేబులోంచి పదిరూపాయల నోటును బయటకు తీశాడు: 'నాయనా, కష్టాలు (అప్పటికి కాని నోరు తెరిచాడు కాదు.) మనుషులకు కాకపోతే మానులకు వస్తాయా? ఇక నువ్వెంత ఏడ్చినా చచ్చినవాళ్ళు తిరిగి రారుకదా? ఇదో-ఇప్పుడు నా జేబులో ఈ పది రూపాయిలే ఉన్నాయి. ఫరవాలేదు- తీసుకో. నీకు వీలయినప్పుడే ఇద్దువుగానీలే.... కర్మకాండలను మాత్రం సాంగోపాంగంగా నెరవేర్చు" అంటూ మనవాడి భుజంమీద అనునయంగా తట్టి. మెల్లగా వెనుతిరిగి వెళ్ళిపోయాడు.

ఆ పెద్దమనిషి కనుచూపుమేర దాటే వరకు కొయ్యబొమ్మలా చూస్తూ నిల్చుండిపోయిన అప్పలరాజు "హారి వీడి కొంపకూలా. వీడు నాకు ఏ జన్మలో ఇంతమొత్తం ఋణపడిఉన్నాడో!" అంటూ ఆ పది రూపాయల నోటును చల్లగా తన జేబులోకి జారవిడిచాడు.

పుత్రరత్నం ఇంత ఘటికుడని తెలిస్తే. ఆ కీర్తిశేషులైన జననీ జనకులు ఇతనికి అప్పలరాజుకు బదులు - అప్పులరాజు అని పేరుపెట్టి ఉండేవారేమో!

"అప్పులు పుచ్చుకునేటప్పుడు ఎవరెవరి దగ్గర ఏయే కారణాలు చెప్పి పుచ్చుకోవాలో తెలిసిఉండాలి. అందుకు మన స్తత్వశాస్త్రంలో కాస్త ప్రావీణ్యం అవసరం. ఆస్తికులయితే ఏ సత్యనారాయణవ్రతం ఆచరించాలనో. ఆడపిల్లలుగల తల్లిదండ్రులయితే-మనకుమార్తెకు పెళ్ళి చేయాలనో (మన అప్పలరాజుకు ఆడ సంతానం లేదులెండి - ఉన్న ఇద్దరూ మగ పిల్లలే) అడిగితేచాలు-ఇట్టే అరువు దొరుకుతుంది" అని ఒకసారి నాతో అన్నాడు అప్పలరాజు - తను కాశీయాత్రకు వెళ్తున్నానని ఒక ముసలామెవద్ద యాభై రూపాయలు అప్పు పుచ్చుకున్నాడన్న విషయం చెబుతూ.

అప్పలరాజు దృష్టి చాలా సూక్ష్మమైనది. తన ఋణదాతలు ఎక్కడెక్కడ సంచరిస్తూంటారో అని ఓవైపు నిఘా ఉంచుతూ, మరోవైపు వాళ్ళు ఎక్కడైనా హఠాత్తుగా ఊడిపడితే ఎలా తప్పించుకోవాలో అని సదా ఆలోచిస్తూంటాడు కామోసు. అసలు అప్పలరాజు దగ్గర ఎప్పుడూ ఒక చినిగిపోయిన పాత గొడుగు ఉంటూంది. అర్ధరాత్రిలో కూడా ఆ గొడుగు వేసుకొని తిరుగుతూంటాడు తన ముఖాన్ని అందులో దాచుకొని. ఆగొడుగుకున్న రెండు రంధ్రాలగుండా అప్పులవాళ్ళెవరైనా ఎదురుగా వస్తున్నారేమోనని సదా చూస్తూంటాడు.

ఒకసారి అలా గొడుగును అడ్డుగా ఉంచుకున్న మన అప్పలరాజు అమాంతంగా బోల్తా పడ్డాడు. రెండేళ్ళక్రితం అతగాడు ఒక దర్జీవద్ద కోటు కుట్టించుకొని. (ఆ బట్టకూడా ఆ టైలర్ దేనట!) బ్యాంకికి వెళ్ళి చెక్కు మార్చుకువచ్చి డబ్బు చెల్లిస్తానని, ఆకొత్తకోటు తొడుక్కొని చక్కా వెళ్ళిపోయాడట. అంతే. ఆ తర్వాతనించి ఆ టైలర్ కొట్టువున్న వీధివంక మనవాడు చూస్తే ఒట్టు. ఇప్పుడా టైలరు వేరే వీధికి తన కొట్టును మార్చాడు. ఈవిషయం మన వాడికి యింకా తెలీదు. అంచేత ఆ వీధివంత దర్జాగా వెళ్తూంటే. ఆ దర్జీ చెయ్యితట్టి పిలవడంతో మనవాడు మహా ఇరుకునపడ్డాడు.

"నిన్నేనయ్యా....పిలుస్తూంటే అలా దిక్కులు చూస్తావేం?" అని గాండ్రించాడా షైలరు.

అప్పలరాజు తాపీగా గొడుగును మడిచి చంకన బెట్టుకుని, ఆ షైలరుదగ్గిరికి మెల్లగా నడిచాడు. "నన్నా మీరు పిలుస్త?"

"నిన్ను కాకపోతే మరెవరిని? అలా గుడ్లు మిటకరిస్తావేమిటయ్యా? ఏంపెద్ద మనిషివయ్యా! బ్యాంకినించి డబ్బు తెస్తానని బొంకి రెండేళ్ళక్రితం కోటు తీసుకెళ్ళిన మనిషివి ఇంతవరకు అజా పజా లేదు. ఇప్పుడు నిన్ను వదిలిపెడ్తానేమిటి? ముందు ఆ డబ్బు ఇక్కడ కక్కితేకాని, నువ్వు నిలుచున్న చోటునించి కదలడానికి వీల్లేదు. ఏమిటనుకుంటున్నావో!" అని హూంకరించాడు.

అప్పలరాజు ఉలిక్కిపడలేదు. గుడ్లు తేలవేయలేదు. "నీకు కళ్ళున్నాయా అంటా?" అంటూ ఉన్నట్టుండి ఒకసారి గర్జించినవాడల్లా, వెంటనే తన కోపాన్ని దిగమింగుతున్నట్లు నటిస్తూ." ఛీ-ఛీ.... అమాయకుడివి — "నీమీద అనవసరంగా కోపం చేసుకుంటున్నానేమిటి."అంటూ విచారంగా తలవాల్చేశాడు. అటుపైన నెత్తిబాదుకుంటూ''ఇదిఒకసారికాదు.రెండుసార్లుకాదు పదోసారి. మా వంశ గౌరవ మర్యాదలను మంట గలపవద్దని చిలుకకు చెప్పినట్లు ఎంత మొత్తుకున్నా—వాడు వింటే నాకీగతి ఎందుకు వచ్చేది? ఛీ-ఛీ! ప్రతివీధిలోనూ అప్పేనా? ఈ ఊరిలో తలఎత్తుకు తిరగలేక పోతున్నాను'" అన్నాడు.

"ఏమిటయ్యా. నేనేదో అంటే.నువ్వేదో అంటావు?" అన్నాడా షైలరు అయోమయంగా చూస్తూ.

"ఏమిటి నేనేదో అనడం - నా బొంద. నా తమ్ముడి సంగతి చెబుతూంటే. నేనేదో అంటున్నానంటావేమిటి? వాడూ నేనూ అపూర్వ సహోదరులలా అచ్చుగుద్దినట్లు ఒకేలాగా ఉంటాము. సృష్టికర్త చేసిన ఆ పొరబాటుకు నేను బతికినంతకాలం ఇలా చింతించాలి కాబోలు. ఒక చోటా, రెండు చోట్లా? ప్రతిచోటా ఆ వెధవ అప్పులు చేసి మా కుటుంబ పేరు ప్రతిష్ఠలను బజారుకు ఈడ్చాడు....ఈవేళ ఉదయం ఒక చెప్పులకొట్టువద్ద నాకిలాగే అవమానం జరిగింది. ఇలా నేనెంతకాలం అఘోరించాలి. ఇక వాడు ఈ జన్మలో బాగుపడడా? ఛీ-ఛీ....వాడు నా తమ్ముడని చెప్పుకోడానికే సిగ్గువేస్తోందే!"

"అంటే—" అంటూ ఆ షైలరు నీళ్ళు నమిలాడు.

"మీ డబ్బు ఎక్కడికీ పోదులెండి. మా తమ్ముడు ఈపాటికి ఇంటికి వచ్చిఉంటాడు. ముందు ఆ వెధవ ముఖం వాచేలా చెడామడా నాలుగు చీవాట్లుపెట్టి, ముందు మీ బాకీ తీర్చమంటాను. నా కంఠంలో ప్రాణమున్నంతవరకు మీ డబ్బుగురించి బెంగెట్టుకోకండి."

"అయ్యో! క్షమించండి సార్.... మిమ్మల్నిచూసి మీరే మీ తమ్ముడనుకొని ఎంత అఘాయిత్యం చేయబోయాను" అన్నాడా షైలరు. అతను మరోక్షణంలోనే లెంపలువేసుకొని మనవాడి పాదాలముందు వాలిపోయేలా ఉన్నాడు.

"అఁ....ఎంతమాట! పొరబడడం మానవ సహజం. అలాంటి పొరబాట్లను సహృదయంతో పట్టించుకోకపోవడం నాలాంటి వివేకవంతుల ధర్మం. పాపం. వెళ్ళి యిక నీపని చూసుకో,'' అంటూ అప్పలరాజు హుందాగా వెనుతిరిగి. బ్రతుకు జీవుడా - అని అక్కడ్నుంచి బయట పడ్డాడు.



అప్పు యిచ్చిన మనిషి కాస్త మెత్తనివాడయినా, లేక కాస్త తగ్గినా - అప్పలరాజుదే ఒక్కోసారిపైచేయి అవుతూంటుంది.

ఆమధ్య ఒక బొగ్గులకొట్టు అతను ''పెద్ద లార్డ్ లాగా నువ్వు మా కొట్టుకొచ్చి చింత బొగ్గుల మూట తీసుకెళ్ళి ఎన్ని నెలలయింది?' అంటూ గల్లాపెట్టి దగ్గర లేచి నిలుచుని గంతులేయసాగాడు.

''ఎన్ని నెలలో కావడమేమిటి? ఒక్క నెలేగా అవుతా? ఈలోగా నేను ఆ వెధవ డబ్బు చెల్లిస్తే పెద్దమనిషిని. లేకపోతే దగుల్బాజీనా? లేక అరువు యిచ్చావు గనుక నువ్వు పెద్దమనిషివి. పుచ్చుకున్నాను గనుక నేను బేవార్సునా? అంతేనా నువ్వనడం?" అంటూ అప్పలరాజు చేతులవద్ద షర్టును పైకెగదోసుకుంటూ. ఆ కొట్టతనిమీదికి వెళ్ళబోయాడు.

''అంటే. మీరనేదేమిటి' నేను మీకు అరువు యివ్వడం నా తప్పంటారా?" అన్నాడా కొట్టతను వెనుకంజ వేస్తూ.

"తప్పా - తప్పున్నరా? వ్యాపారికి ప్రపంచజ్ఞానమనేది ఉండాలి. ఊళ్ళో ఉన్న మనుషులగురించి తెలిసిఉండాలి. ఈ ఊళ్లో నా పేరు చెబితే ఎవ్వరూ అప్పు ఇవ్వరు కదా - నువ్వెందుకు ఇచ్చి నన్ను బేవార్సును చేశావ్? అది తప్పుకాదా? ఇప్పుడు రోడ్డుమధ్య నిలవేసి. నా పరువు తీయడానికి చూస్తావా? ఇదిగో - నీ కిదే చెప్పడం. నాకు వీలయినప్పుడే చెల్లిస్తాను. ఈ లోగా నన్ను కోర్టుకు ఈడుస్తావో. పోలీసులకు పట్టిస్తావో - నీఫా బార్డర్నించి మిలిటరీని పిలిపిస్తావో—నీ చేతనయింది నువ్వుచెయ్యి; నా చేతనయింది నేను చేస్తా" అని మీసాలు దువ్వుకుంటూ అప్పలరాజు గిరుక్కున వెనుతిరిగి నడక సాగించాడు.

ఊళ్ళో ఇంతమంది దగ్గర అప్పులు చేసిన అప్పలరాజు నాదగ్గరఎన్నడైనా అప్పు పుచ్చుకోలేదా-అన్న సందేహం మీకు కల్గవచ్చు. ఎప్పుడో ఒకసారి నా దగ్గర పది రూపాయలు పుచ్చుకున్నాడండి. అతగాడి గురించి అప్పుడు నా కంతగా తెలియదనుకోండి. ఇప్పటిదాకా అత నా పదిరూపాయలను వాపసు చేయలేదు; నేనూ అతన్ని ఇమ్మని అడగలేదు. ముష్టి పదిరూపాయలు-పోతేపోయింది. మళ్ళీ నన్ను అడగలేదు కదా?

ఒకరోజు ఉండబట్టలేక "అప్పలరాజూ. నువ్విలా అప్పులు చేయడానికి 'అంతం' అంటూ ఉందా-లేదా?" అన్నాను.

"అదేమన్నమాట? ఇది మావంశ పారంపర్యంగా వస్తూన్న అచారమాయె. మావంశ కీర్తికి అప్రతిష్ఠ తెమ్మంటావా?" అన్నాడు.

"అదేమిటయ్యోవ్?....

"అంతేమరి....మా పూర్వీకులు తరతరాలుగా అప్పులుచేయడంలో ఈప్రాంతాల ప్రసిద్ధిపొందారు. ఆ కీర్తిని నిలపడానికే నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను." అంటూ వెంటనే విచారంగా ముఖంపెట్టి. "మొన్ననే ఒక బుద్ధిలేని పనిచేశాను. ఒక చావబోయే ముసలిదానికి ఐదు రూపాయలిచ్చాను."

"ఎవరా ముసలామె. ఏమాకథ?"

"ఒకనర్సు. నన్ను మాఅమ్మ కన్నప్పుడు కాన్పుచేసిన మంత్రసాని అన్నమాట. అప్పుడా మిడ్‌వైఫ్‌కు మానాన్న ఐదురూపాయలు ఇనాం ఇస్తానని చెప్పారట. ఆయన చచ్చారుకాని, ఆ అప్పుమాత్రం తీర్చలేదు. ఆ నర్సమ్మ ఇప్పుడు పండు ముసలిదయినా ఆ ఐదు రూపాయలను మాత్రం మరచి

వచ్చే సంచికనుంచీ

# సెక్రెటరీ

అనే సీరియల్ కథ

ప్రారంభమవుతుంది

తప్పక చదవండి

అదిరాసినవారు

యద్దనపూడి సులోచనారాణిగారు

పోలేదు. నన్ను దారిలో ఎదురైనా చూసి. నప్పుడల్లా ఏడుస్తూ, నాకుమెటికలువిరుస్తూం టుంది. దాని గోడు చూడలేక మొన్నొక్క చోట ఐదురూపాయలు అప్పుచేసి దాని ముఖాన పారేశా. అది ఆ డబ్బు వసూలు చేసుకోవడం కోసమే ఇంతకాలం కొన ఊపిరితో ఉండి ఉండాలి. ఈపాటికి చచ్చి ఉంటుందేమో కూడాను. స్త్రీ హత్య దోష మొకటి నా మెడకు ఎక్కడ చుట్టుకుందో నని ఇప్పుడు భయంగా ఉంది."

నవ్వు ఆపుకోడానికి ప్రయత్నిస్తూ "నీకూ పాపపుణ్యభీతి ఉందన్నమాట? ఒరేయ్ మిత్రమా! ఇకనైనా నా మాటవిని, అప్పులు చేయడం మానెయ్యరా. అరువు పుచ్చుకునే టప్పుడు బాగానే ఉంటుంది కాని, అది తీర్చే టప్పుడే తలప్రాణం:తోకకు వస్తూంటుం దిరా...." అని హితబోధ చేయబోయాను.

"నా కెందుకయ్యా ఆ దిగులు? నాకు అరువిచ్చినవాళ్ళకే ఆ భయమేదో ఉండాలి కాని - నాకేం? నాకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించేవాళ్ళు ఈ లోకంలో ఎవరైనా ఉన్నారాఅంటే ఆ అప్పులవాళ్ళే. నేను ఆ బాకీలు తీర్చేవరకు వాళ్ళలా నా శ్రేయస్సు కోరక తప్పదుకదా? ఇంతకీ ఆర్థిక శాస్త్రంలో ముఖ్యమైన అంశం ఏమిటయ్యా? మన రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వద్దనించి ఋణాలు పుచ్చుకుం టూంటే, కేంద్రప్రభుత్వం ఏ పరదేశం నించో అప్పు పుచ్చుకుంటోంది. ఆ పర దేశం ప్రపంచబాంకినించి ఋణం పుచ్చు కుంటోంది. ఇదంతా ఒక వలయంలాంటిది నాయనా! ప్రజాప్రభుత్వంలో ఒక ప్రజ నైన నేను అప్పులుచేయడంలో తప్పే ముంది భాయీ!" అని హేళనగా నవ్వుతూ అప్పలరాజు చివాలున గొడుగుతో తన ముఖాన్ని కప్పేసుకున్నాడు.

బరువుగా ఒక్క నిట్టూర్పు విడిచాను.

□□□

"ఒక వూళ్ళో ఇద్దరు జడ్జీలుండేవారట. ఒకానొక రోజు పెద్ద జడ్జిగారు బజారునుండి కారు నడుపుకుంటూ వస్తున్నారు. అదే సమయానికి చిన్న జడ్జిగారూ ఆ రోడ్డు వెంబడి కారుమీద సినిమాకు వెళుతున్నారు. ఇద్దరి కార్లూ ఢీకొన్నాయి.

మరుసటిరోజు:పొ. ద్దున్నే జడ్జిలిద్దరూ వెళ్ళి జడ్జిగారి స్థానంలో కూర్చోగా చిన్న కోర్టుకువెళ్ళారట. ముందస్తుగా:పెద్ద జడ్జి జడ్జి బోనులో నిలబడ్డారు.

# ఓండ్రపెట్టిన వార్తైను కథ

వాకాటి పాండురంగరావ్

